# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 212 | సోమవారం 23-12-2024 | పేజీలు : 8 | వెల-6






## ముఖ్యమంత్రి భార్యాగా కాదు
# టీడీపీ కార్యకర్తగా కుప్పం వచ్చా

కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న నారా భువనేశ్వరి

నేడు నాలుగవ రోజు పర్యటన

ఐదేళ్ల రాక్షస పాలనకు అడ్డుకట్ట పడిందన్న భువనేశ్వరి

ప్రతి మూడు నెలలకు ఓసారి కుప్పం వస్తానని వెల్లడి

నిత్యం ప్రజల గురించే తపించే చంద్రబాబు పాలనలో రాష్ట్ర ప్రజలకు అంతా మంచే జరుగుతుందని నారా భువనేశ్వరి అన్నారు. ఐదేళ్ల రాక్షస పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి గెలవడంతో రాక్షస పాలనకు అడ్డుకట్ట పడిందని అన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో 4వ రోజున రామకుప్పం మండలంలోని చల్దిగానిపల్లిలో మహిళలతో నిర్వహించిన ముఖాముఖిలో భువనేశ్వరి పాల్గొన్నారు. అనంతరం పలమనేరు నియోజవర్గం వి. కోటలో హెరిటేజ్ సహాయంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి 3 నెలలకూ కుప్పం వస్తా

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పం నియోజకవర్గానికి వచ్చి అభివ ృద్ధి పనులను దగ్గరుండి చూసుంటానని... మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడే నేను మీకు చెప్పాను. మీకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవడం నా బాధ్యత.

మిగతా2లో

## అల్లు అర్జున్‌కు
# మేం వ్యతిరేకం కాదు
## రూల్స్ ప్రకారమే చర్యలు తీసుకుంటున్నం

ఆయన సినీ హీరో ఐతే మాకేంటి

క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకోవాలి

ప్రజల భద్రత, రక్షణ కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యం కాదు

చట్టం ముందు అందరూ సమానులే

పౌరులందరూ బాధ్యతగా ఉండాలి

కరీంనగర్‌లో డీజీపీ జితేందర్



డోలీల మోతలు లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్న ప్రభుత్వం

కంటైనర్ ఆసుపత్రుల ద్వారా స్థానికంగానే వైద్యసేవలు

అందుబాటులోకి ఫీడర్ అంబులెన్స్‌లు

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

తాగునీటి సమస్య పరిష్కారానికి నిధుల మంజూరు


గిరిజన గరిణీల కోసం వసతిగ ృహాల ఏర్పాటు

గత వైసీపీ సర్కారు పాలనలో నిర్లక్ష్యానికి గురైన గిరిజన గ్రామాలు


కూటమి చర్యలతో శరవేగంగా అభివృద్ధి పనులు

హర్షం వ్యక్తం చేస్తున్న 'మన్యం' వాసులు

# గిరిజన గ్రామాలకు మహర్దశ



2లో



# వెల్ డన్ దేవాన్ష్

మనవడి ఘనతకు మురిసిపోయిన చంద్రబాబు

ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్-175 పజిల్స్ ను సాధించిన నారా దేవాన్ష్

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్)లో స్థానం

మనవడిపై ప్రశంసల వర్షం కురిపించిన ఏపీ ముఖ్యమంత్రి

ఏపీ మంత్రి నారా లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్-175 పజిల్స్ ను సాధించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్)లో స్థానం సంపాదించడం తెలిసిందే. 9 ఏళ్ల చిన్న వయసులోనే మనవడు సాధించిన ఘనత పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. వెల్ డన్ దేవాన్ష్ అంటూ మనవడ్ని మనసూార్తిగా అభినందించారు.

"175 పజిల్స్ ను పరిష్కరించి ఫాస్టెస్ట్ చెక్ మేట్ సాల్వర్ సాధించడమే గాకుండా వరల్డ్ రికార్డు నెలకొల్పినందుకు కంగ్రాచ్యులేషన్స్. అంకితభావం, కఠోర శ్రమ, పట్టుదల... ఇవే విజయానికి సూత్రాలు. ఈ ఘనతను సాధించడానికి నువ్వు గత కొన్ని నెలలుగా ఎంతో శ్రద్ధగా సాధన చేశావు. నువ్వు సాధించిన వరల్డ్ రికార్డు పట్ల గర్విస్తున్నాను నా లిటిల్ గ్రాండ్ మాస్టర్" అంటూ చంద్రబాబు మనవడిపై ప్రశంసల వర్షం కురిపించారు.

# గర్భిణీ ఆసుపత్రికి వచ్చిందంటే కోతే..

ఆసుపత్రి స్థాయిని బట్టి ప్రతి సిజేరియను రూ.10వేల నుంచి రూ.30వేల వరకు వసూలు బిడ్డ అడ్డంగా తిరిగిందంటూ రూ.వేలల్లో టోపి సామాన్యులను సైతం దోచేస్తున్న కార్పొరేట్ వైద్యం

సుప్రీంకోర్టు నిబంధనలను పాటించని వైద్యశాలలు ప్రసవపు కేసులను

ఆసుపత్రులకు తెచ్చిన ఆర్ఎంపీలకు రూ.3వేలు నుంచి రూ.5వేలు నజరానా

సిజేరియన్లతో అనారోగ్య బారిన పడ్తున్న మహిళలు

వైద్యశాఖకు మామూళ్ల మత్తు

సాధారణ ప్రసవమే ఎరుగని కార్పొరేట్, ప్రైవేట్ వైద్యశాలలు డబ్బుల కోసం సిజేరియన్ల బాట పట్టిన వైద్యులు

2లో







నంద్యాల బ్యూరో, డిసెంబర్ 22. (నంది పత్రిక )




:పురిటి బిడ్డ బాహ్య ప్రపంచాన్ని నేడు చూడాలంటే అమ్మ కడుపును చీల్చకతప్పడంలేదు. నవమాసాలు కంటికి రెప్పలా కడుపులో కాపాడుకున్న తన బిడ్డను ఆ తల్లి తన చేతుల్లోకి ఆప్యాయంగా తీసుకోవాలి అంటే కడుపును అడ్డంగా కోయించుకోవాల్సిందే. ఒకప్పుడు బిడ్డ అడ్డం తిరిగి తల్లి, బిడ్డ ప్రాణాలకు ఆపద ఉందని తెలిసినప్పుడే గత్యంతరం లేని పరిస్థితుల్లో సిజేరియన్ చేసి ప్రాణాలను కాపాడేవారు.

అయితే నేడు కాసుల కోసం సిజేరియన్ల బాట పట్టిన వైద్యులే అధికంగా దర్శనమిస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో సంబంధిత వైద్యుల పర్యవేక్షణలో నిబంధనలకు లోబడి సిజేరియన్లు ఉండాలని, మహిళల ఆరోగ్యాలతో ఆడుకోరాదంటూ నెలరోజుల క్రితం సుప్రింకోర్టు

## అల్లు అర్జున్ నివాసంపై
# దాడిని ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాదులో స్టార్ హీరో అల్లు అర్జున్ నివాసంపై దాడి

సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను

రేవంత్ రెడ్డి ప్రకటన

శాంతిభద్రతల విషయంలో

కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ఆదేశాలు




హైదరాబాదులో టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ నివాసంపై దాడి జరగడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నట్టు తెలిపారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా రాష్ట్ర డీజీపీ, నగర పోలీస్ కమిషనర్ ను ఆదేశిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు. సంధ్య థియేటర్ ఘటనలో సంబంధం లేని పోలీసు సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు.

# ముఖ్యమంత్రి భార్యగా కాదు... టీడీపీ కార్యకర్తగా కుప్పం వచ్చా

అటు మంగళగిరిపై నారా లోకేశ్, ఇక్కడ కుప్పం అభివ ృద్ధిపై నేనూ ఫోకస్ చేశాము. నేను ఇక్కడికి ముఖ్యమంత్రి భార్యలా రాలేదు... టీడీపీ కార్యకర్తగా వచ్చాను.

చంద్రబాబు గారు పదేపదే మీ గురించి చెబుతున్నారు. ప్రతి రోజూ కుప్పంలో జరుగుతున్న అభివ ృద్ధి గురించి అడిగి తెలుసుకుంటున్నారు. గత ప్రభుత్వం చంద్రబాబు గారి మీద అక్కసుతో కుప్పంలో అభివ ృద్ధి అన్న మాట వినబడకుండా చేసింది. ఇకపై మీకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కుప్పం అభివ ృద్ధి కోసం చంద్రబాబు గారు 40 పథకాలు తెచ్చారు.

ప్రతి గ్రామానికి రహదారులు, డ్రైనేజ్, అందరికీ సొంత ఇళ్లు , ఉపాధి కల్పన సహా అన్నింటిపైనా ప్రత్యేక ద ృష్టి పెట్టాము. కుప్పం నుంచి ఇకపై వలసలు కూడా ఉండవు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ సహా అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. మీకు స్థానికంగానే ఉపాధి లభిస్తుంది. ఎవరూ ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు.

**మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలి**

నేను నాలుగు రోజులుగా ప్రతి మీటింగ్ లో నూ మహిళల గురించి ఎక్కువగా మాట్లాడుతున్నాను. స్త్రీలు శక్తిమంతులు. మగవారిని మించి పనిచేయగలరు. నేను ఇది చేయలేను అనే భయం లేకుండా ముందడుగు వేయాలి. అప్పుడే అదుతేాలు సాధించగలరు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టినప్పుడు, నా నిజం గెలవాలి యాత్ర సమయంలోనూ రాష్ట్రమంతటా మహిళలు నాకు అండగా నిలిచారు. నాకు కొండత ధైర్యాన్నిచ్చి నాలో స్ఫూర్తిని నింపారు. మీరుణం తీర్చుకోలేము. మీకు అభివ ృద్ధి ఫలాలు అందేలా చేయడమే మేము చేయగలము.



**ప్రత్యేక ఆకర్షణగా మహిళా కార్యకర్తలు**

రామకుప్పం మండలం చల్దిగానిపల్లి రహదారి పక్కన భువనేశ్వరి గారిని కలవడం కోసం టీడీపీ మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చారు. వారంతా పసుపు రంగు చీరలు ధరించి జై తెలుగుదేశం అని రాసి ఉన్న కళ్లజోళ్లు పెట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారిని చూడగానే భువనేశ్వరి గారు కారు దిగి ఆప్యాయంగా పలకరించారు. వారు ఇచ్చిన చీర, పసుపు కుంకుమను స్వీకరించారు.

## గర్భిణీ ఆసుపత్రికి వచ్చిందంటే కోతే..

ఆదేశాలు జారీచేసినప్పటికీ అవి నేడు ఎక్కడా అమలుకు నోరుకోవడంలేదు. పది, పాతిక వేల కోసం సాధారణ కాన్పులను సైతం సిజేరియన్లుగా మారుస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కార్పోరేట్, ప్రైవేటు వైద్యశాలల్లో ఈ తంతు యథేఛగా సాగుతున్నా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం సర్వత్రా విమర్శలు వెలువడుతున్నాయి.

**గర్భిణీ వచ్చిందంటే కోత తప్పదు :**

నేడు తల్లి, బిడ్డ యోగ క్షేమాలను కోరి గఠవేతిగా ఉన్న మొదటి నాళ్ల నుండి ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి బిడ్డ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటూ మందులు వాడిన మహిళలకు కాన్పు సమయానికి వచ్చేసరికి కడుపు కోత తప్పడంలేదు. 9 నెలల పాటు ఎలాంటి సమస్యలు లేవని చెప్పిన గైనకాలజిస్టులే ప్రసవానికి వచ్చేసరికి బిడ్డ అడ్డం తిరిగిందని, ఉమ్మినీరు తక్కువగా ఉందని తాను కష్ట కాన్పు అవుతుందని, వంద కారణాలు చెప్పి కాసులకు కక్కుర్తిపడి సిజేరియన్లు చేసేస్తున్నారు. ఆసుపత్రికి వెళ్లిన వారు సైతం వైద్యులు చెప్పే మాటలకు విస్తుపోయి భయాందోళనలకు గురై తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలని, డబ్బులు పోయినా పర్వాలేదంటూ సిజేరియన్లు చేయమని స్వతహాగా సంతకాలు చేసి మరీ కడుపులను కోయిస్తున్నారు.

అయితే నూటికి 90 శాతం సాధారణ కాన్పులను సైతం సిజేరియన్లుగా మారుస్తున్నారన్న విమర్శలు నేడు జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి. రూ.10వేల నుండి రూ.30వేల వరకు సిజేరియన్లు చేస్తే డబ్బు సంపాదించవచ్చన్న కొందరు వైద్యుల ఆలోచనే సిజేరియన్ల బాట పట్టిస్తున్నాయి. సిజేరియన్ చేయడానికి కొన్ని వైద్యశాలలు రూ. 10 వేలను పీజుగా వైద్యులు తీసుకుంటే, సిజేరియన్ జరిగిన నాటి నుండి సుమారు 6 నుండి 10 రోజుల వరకు వైద్యశాలలోనే వేరుగా అద్దెకు గది తీసుకొని ఉండాల్సి ఉంటుంది. గది అద్దెను రోజుకు రూ.వెయ్యి నుండి రూ.1500 దాకా ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలలో నేడు వసూలు చేస్తున్నాయి. దీనికితోడు రోజుకు మందుల పేరిట రూ.500 నుండి రూ. వెయ్యి దాకా బాధితుల నుండి వసూలు చేస్తున్నారు. దీంతో

ఒక సిజేరియన్ కాన్పు వల్ల వైద్యులకు రూ.15వేల నుండి రూ.30వేల వరకు ఆసుపత్రిని బట్టి సంపాదిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఎన్నో డెలివరీ

కేసులను సైతం కష్టకాన్పులని చెప్పి ప్రైవేటు వైద్యశాలలకు తరలిస్తున్నారు.

**ఏజెంట్లకు రూ.3 నుండి రూ.5వేల వరకు కమీషన్లు**

గ్రామీణ ప్రాంతాలలోని గఠిణీలను ప్రసవం కోసం కార్పోరేట్, ప్రైవేటు వైద్యశాలలకు తీసుకువచ్చే ఆర్ఎంపి వైద్యులకు కేసును బట్టి రూ.3వేల నుండి రూ.సేవేల వరకు ఆసుపత్రి యాజమాన్యాలు కమీషన్ పేరిట ఇస్తున్నాయి. సాధారణ కాన్పు సాధ్యమని తెలిసినా కేవలం కమీషన్లకు కక్కుర్తిపడి కొందరు ఆర్ఎంపి వైద్యులు సిజేరియన్లకు మహిళలను బలిచేస్తున్నారు. నంద్యాల జిల్లా కేంద్రమైన నంద్యాలలో గల కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలలు కేవలం సిజేరియనపై ఆధారపడే వైద్యశాలలను ఏర్పాటుచేశాయి. ఏజెంట్ల ద్వారా మండల, గ్రామీణ స్థాయినుండి. వచ్చే గఠిణీలకు సాధారణ ప్రసవం అంటూ చేయకుండా వివిధ కారణాలు చెప్పి. సిజేరియన్లపైనే మొగ్గుచూపేలా వైద్యులు చేస్తున్నారు. ఈ తతంగమంతా నగరంలో జరుగుతున్నా వైద్య ఆరోగ్య శాఖ నిబ్బంది సిజేరియన్ల వల్ల కలిగే నష్టాలను తెలిసి కూడా తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై విమర్శలు వస్తున్నాయి. డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె, కోవెలకుంట్ల , ఆత్మకూరు ,బండి ఆత్మకూరు వంటి మండల కేంద్రాలలో సైతం నేడు కార్పోరేట్, ప్రైవేటు ఆసుపత్రులు ఏర్పాటుచేసి గఠిణీలకు కడుపుకోతలు పెడుతున్నారు. ఏదిఏమైనా సుప్రీం కోర్టు ఆదేశానుసారం నిబంధనలకు లోబడి సిజేరియన్లు చేయాల్సిందే తప్పా ఇష్టానుసారంగా డబ్బు కోసం సిజేరియన్లు చేయకూడదని ప్రజలు తెలుపుతున్నారు. నేటి కైనా వైద్య, ఆరోగ్యశాఖలు నిబంధనలకు విరుద్ధంగా సిజేరియన్లు చేస్తున్న ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి ఏ వైద్యశాలలో సాధారణ కాప్పులు ఎన్ని చేశారు, సిజేరియన్లు ఎన్ని వేశారన్న లెక్కలు చూసి కఠిన చర్యలు తీసుకుంటే తప్పా కార్పోరేట్ వైద్యులకు తెరపడదనే చెప్పవచ్చు.

## గిరిజన గ్రామాలకు మహర్దశ

గత వైసీపీ సర్కారు నిర్లక్ష్యం కారణంగా కనీస అభివ ృద్ధికి నోచని గిరిజన ప్రాంతాలకు మంచిరోజులొచ్చాయి. కూటమి ప్రభుత్వం చర్యలతో కొత్త రూపును సంతరించుకోనున్నాయి. గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల ప్రగతికి భారీగా నిధులు మంజూరు చేసింది. ప్రధానంగా మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. డోలీ మోతలు తప్పించాలనే ఉద్దేశంతో ఇప్పటికే కొండ శిఖర గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. రెండేళ్లలో వాటి పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కంటైనర్ ఆసుపత్రుల ద్వారా గిరిపుత్రులకు స్థానికంగా వైద్య సేవలు అందిస్తోంది. తాగునీటి సమస్య పరిష్కారానికి కూడా నిధులు మంజూరు చేసింది. కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టిన కొద్ది నెలల్లోనే గిరిజన గ్రామాల అభివ ృద్ధికి కీలక నిర?యాలు తీసుకోవడంపై జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఇదీ పరిస్థితి..**

– సాలూరు నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి మంత్రి సంధ్యారాణి క ృషితో రూ.మూడు కోట్లపైన నిధులు మంజూరయ్యాయి.కాగా గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మూలకు చేరిన ఫీడర్ అంబులెన్స్‌లను సైతం వినియోగంలోకి తెచ్చారు. దీంతో అత్యవసర వేళల్లో మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు వైద్య సేవలు పొందగలుగుతున్నారు.

– గత ఐదేళ్లలో గిరిజనులకు అంబులెన్స్‌లు అందుబాటులో ఉండేవి కాదు. దీంతో మ ృతదేహాలతో ఐటీడీఏల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టేవారు. అయితే కూటమి ప్రభుత్వం ఈ సమస్యకు చెక్ పెట్టింది. ఈ మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి మహాప్రస్థానం పేరిట అంబులెన్స్‌ను సమకూర్చింది. దీంతో గిరిజనుల ఇబ్బందులు తొలిగాయి.

– కంటైనర్ ఆసుపత్రి ఏర్పాటు విషయంలో మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ క ృషి ఫలించింది. ఈ మేరకు రాష్ట్రంలో తొలిసారిగా సాలూరు మండలం కరడవలస గిరిశిఖర గ్రామంలో ఏర్పాటైన కంటైనర్ ఆసుపత్రి ద్వారా ఎంతోమంది గిరిజనులు వైద్య సేవలు పొందుతున్నారు.

– పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక ృష? చొరవతో సీతంపేట మండలంలో గిరిజన గఠిణుల వసతి గ ృహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఏజెన్సీలో గఠిణులకు సకాలంలో పౌష్టికాహారం , వైద్యసేవలు అందుతున్నాయి.

– కురుపాం నియోజకవర్గంలో పూర?పాడు–లాబేసు వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రయత్నిస్తున్నారు.

**రహదారుల నిర్మాణాలకు నిధులు..**

– జిల్లాలో సాలూరు నియోజకవర్గం మక్కువ మండలంలో గిరిశిఖర గ్రామమైన బాగుజోల నుంచి సాలూరు మండలం సిరివర వరకు బీటీ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆ పనులను సంబంధించి ఇటీవల ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 9.50 కోట్లతో చేపడుతున్న ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే చిలకమెండండి, బందమెండంగి, తాటిపుట్టి, డొయివర, సిరివర, పొయిమాల గిరిశిఖర గ్రామాల గిరిజనులకు డోలీ మోతలు, పంట రవాణా తదితర ఇబ్బందులు తప్పుతాయి.

– పాచిపెంట మండలంలో ఆలూరు–రిట్లపాడు బీటీ రహదారి నిర్మాణానికి రూ.నాలుగు కోట్లు, గుమ్మలక్ష్మీపురం మండలంలో పాములగిశాడ–మంత్రజ్వాల రోడ్డు కోసం రూ. 3.60 కోట్లను మంజూరు చేశారు. త్వరలోనే ఆయా గ్రామాల్లో రహదారుల నిర్మాణాలు జరగనున్నాయి.

– మరోవైపు ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో నాలుగు నియోజకవర్గాల్లో గిరిజన గ్రామాల్లో రహదారులు నిర్మిస్తున్నారు. మైదాన ప్రాంతాల్లో కూడా పలు అభివ ృద్ధి పనులు చేపడుతున్నారు.

**ఐటీడీఏల పరిధిలో..**

సీతంపేట, పార్వతీపురం ఐటీడీఏల పరిధిలో వందకు మించి జనాభా ఉన్న గ్రామాలు 505 వరకూ ఉన్నాయి. వందలోపు జనాభా ఉన్న పీవీటీజీ గ్రామాలు 352 ఉన్నాయి. నాన్ పీవీటీజీలు 1,492 ఉన్నాయి. మొత్తంగా రెండు ఐటీడీఏల పరిధిలో 1,785 గ్రామాలకు రహదారులు ఉన్నాయి. మిగిలిన 539 గిరిజన గ్రామాల్లో రెండేళ్లలో పక్కా రహదారులు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

**గిరిజన గ్రామాలపై ప్రత్యేక ద ృష్టి**

గిరిజన గ్రామాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా ద ృష్టి సారించింది. మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. దశాబ్దాలుగా రహదారులు లేని గిరిజన గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశాం. రాష్ట్రంలో తొలిసారిగా ఏజెన్సీ ప్రాంతాల్లో కంటైనర్ ఆసుపత్రి నిర్మాణం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. గిరిజన ప్రాంతాల అభివ ృద్ధికి సీఎం చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. డోలీల మోతలను తప్పించాలనే ఉద్దేశంతో ప్రతి గిరిజన గ్రామానికి రహదారులు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ లక్ష్యాలను అనుగుణంగా రెండేళ్లలో ప్రతి గిరిజన గ్రామంలో రహదారుల నిర్మాణాన్ని పూర్తిచేస్తాం. ఇప్పటికే ఉపాధి హామీ పథకం కాంపోనెంట్ నిధులతో నాలుగు నియోజకవర్గాల్లో రహదారుల నిర్మాణంతో పాటు అనేక అభివ ృద్ధి పనులు చేపడుతున్నాం.

# హైస్కూల్ ప్లస్.. సౌకర్యాలు నిల్




**సీతంపేటలోని హైస్కూల్ ప్లస్ కళాశాల**
**రెగ్యులర్ అధ్యాపకులు లేక ఇబ్బందులు**
**చదువుల్లో వెనుకబడుతున్న విద్యార్థులు**
**వెంటాడుతున్న మౌలిక సౌకర్యాల కొరత**
**ఈ విధానానికి కూటమి ప్రభుత్వం స్వస్తి**
**వాటి స్థానంలో జూనియర్ కళాశాలల ఏర్పాటుకు చర్యలు**

సీతంపేట : గత వైసీపీ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన హైస్కూల్ ప్లస్‌ల పరిస్థితి దయనీయంగా మారింది. పేరుకే ఇవి కళాశాలలుగా కొనసాగుతున్నాయి. గతంలో జడ్పీ హైస్కూల్, ఉన్నత పాఠశాలలను హైస్కూల్ ప్లస్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలిచ్చిన వైసీపీ సర్కారు వాటికి సరిపడా అధ్యాపకులను నియమించ లేదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయలేక చేతులేత్తేసింది. దీంతో చాలా హైస్కూల్ ప్లస్ కళాశాలల్లో అడ్మిషన్‌లు కూడా రాని పరిస్థితి నెలకొంది. కొన్నింట విద్యార్థులు చేరినప్పటికీ చదువులు ముందుకు సాగక సగంలో మానేస్తున్నారు. ప్రైవేట్ కాలేజీల్లో చేరే ఆర్థికస్థోమత లేక తప్పనిసరి పరిస్థితుల్లో కొందరు విద్యార్థులు ఈ హైస్కూల్ ప్లస్ కళాశాలల్లో చేరి అరకొర చదువులు కొనసాగిస్తున్నారు.

**ఇదీ పరిస్థితి..**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాలో గురుగుబిల్లి జడ్పీ హైస్కూల్, సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. వాటిల్లో హైస్కూల్ ప్లస్ తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఈ ఏడాది జూన్‌లో సీతంపేట హైస్కూల్ ప్లస్ కళాశాల ప్రారంభంలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ గ్రూప్‌లకు అడ్మిషన్లు ప్రారంభించారు. అయితే సీఈసీ గ్రూప్‌లో చేరేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదు. బైపీసీ, ఎంపీసీ గ్రూప్‌ల్లో 80 సీట్లకు అడ్మిషన్లు ఇస్తే 68 మంది విద్యార్థులు చేరారు. రెగ్యులర్ అధ్యాపకులు లేక.. పోవడంతో సిలబస్ ముందుకు సాగక.. 10 మంది విద్యార్థులు టీసీలు తీసుకొని ఇతర కళాశాలలకు వెళ్లిపోయారు. మిగిలిన 58 మంది మాత్రమే బైపీసీ, ఎంపీసీ గ్రూప్‌ల్లో చదువు కొనసాగిస్తున్నారు.

**సీనియర్ ఉపాధ్యాయులే అధ్యాపకులుగా..**

రాష్ట్రంలో ఒక్క సీతంపేట ఉన్నత పాఠశాలను మాత్రమే హైస్కూల్ ప్లస్‌గా అప్‌గ్రేడ్ చేశారు. మిగిలిన జడ్పీ హైస్కూల్స్‌ని ప్లస్‌గా అప్‌గ్రేడ్ చేశారు. వాస్తవంగా ఈ హైస్కూల్ ప్లస్ కళాశాలకు ఏడుగురు రెగ్యులర్ అధ్యాపకులను నియమించాల్సి ఉంది. కానీ గత ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు భోదించే ఉపాధ్యాయులకు, కళాశాలల్లో బోధించే అధ్యాపకులకు విద్యార్హతలో చాలా తేడాలు ఉంటాయి. హైయర్ క్వాలీఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఇంటర్మీడియట్ సిలబస్‌ను బోధించడం అంత తేలికైన పని కాదు. అందులోనూ సైన్స్ గ్రూప్ చదువుతున్న విద్యార్థులకు బోధించాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని. అయినప్పటికీ సీతంపేట హైస్కూల్ ప్లస్ ఉపాధ్యాయులు శక్తికి మించి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. ఒకవైపు 6 నుంచి పది తరగతుల వారికి, మరో వైపు ఇంటర్మీడియట్ రెండు గ్రూప్‌ల విద్యార్థులకు రోజూ క్లాసులు చెప్పాల్సి వస్తోంది. అర్హత కలిగిన సీనియర్ ఉపాధ్యాయులే హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు బోధించాలని గతంలో ఆదేశాలు వచ్చాయని హెచ్‌ఎం శ్యాంసుందర్ తెలిపారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఉపాధ్యాయులే అధ్యాపకులుగా మారి విద్యార్థులకు బోధిస్తున్నట్లు ఆయన చెప్పారు.

**మౌలిక సౌకర్యాల కొరత**

సీతంపేట హైస్కూల్ ప్లస్ కళాశాలకు మౌలిక సౌకర్యాల కొరత వెంటాడుతోంది. ఒకే భవనంలో కింద హౌస్కూల్, పై అంతస్థులో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. పైగా ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూప్ వారికి థియరీ, ప్రాక్టికల్స్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ల్యాబ్ లేదు. పాఠశాల సైన్స్ ల్యాబ్‌లోనే ఏర్పాట్లు చేశారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో ఇంటర్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**రద్దు చేయనున్న కూటమి ప్రభుత్వం**

గత వైసీసీ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన హైస్కూల్ ప్లస్‌లకు కూటమి ప్రభుత్వం స్వస్తి చెప్పనుంది. వాటి స్థానంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయనుంది. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోనుంది. దీనిలో భాగంగా అర్హులైన లెక్చరర్లను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ విధానం అమలులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది కార్యరూపం దాల్చితే మండలానికి ఓ జూనియర్ కళాశాల ఏర్పాటు కానుంది. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇబ్బందులు తప్పనున్నాయి.

**డిప్యూటీ డీఈవో ఏమన్నారంటే...**

‘ సీతంపేట హైస్కూల్ ప్లస్‌కు రెగ్యులర్ అధ్యాపకుల కోసం ఉన్నతాధికారులకు నివేదించాం. వారి ఆదేశాలు వచ్చిన వెంటనే సమస్యలన్నీ పరిష్కారమవుతాయి.’ అని పాలకొండ డిప్యూటి డీఈవో పి.క ృష?మూర్తి తెలిపారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం.



**సీఎం చంద్రబాబు పాలనలో విస్తృతంగా పరిశ్రమల ఏర్పాటు.**
**అమరావతి రాజధాని నిర్మాణంతో విస్త ృతంగా ఉద్యోగ అవకాశాలు.**
**కష్టపడితేనే ఉన్నత శిఖరాలను చేరుకోగలం.**
**మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వల్లే ఏపి అభివ ృద్ధి కుంటుపడింది.**
**వై నాట్ 175 కాదు...వై నాట్ వన్ టైం సీఎం జగన్.**
**-మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష?ప్రసాదు**
**ఇబ్రహీంపట్నంలో జాబ్ మేళా ప్రారంభించిన శాసనసభ్యులు కృష?ప్రసాదు.**
**జాబ్ మేళాలో పాల్గొన్న 25కి పైగా కంపెనీలు.**
**ఎన్టీఆర్ జిల్లా, చీఫ్ బ్యూరో డిసెంబర్ 22 నంది పత్రిక**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దానికి అనుగుణంగా సీఎం చంద్రబాబు గారు వడివడిగా అడుగులు వేస్తున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట క ృష?ప్రసాదు

ఇబ్రహీంపట్నంలోని స్వర? కన్వెన్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ, వి.హెచ్.ఎస్ గ్రూప్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాను శాసనసభ్యులు క ృష?ప్రసాదు ఆదివారం ఉదయం ప్రారంభించారు. తొలుత అన్న ఎన్టీఆర్ గారి ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ జాబ్ మేళాలో దాదాపు 25 పైగా కంపెనీలు పాల్గొన్నాయి.

ఈ సందరరేగా శాసనసభ్యులు క ృష?ప్రసాదు మాట్లాడుతూ ముందుగా వి.హెచ్.ఎస్ సంస్థకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మైలవరం ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో శిక్షణనిచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్న విహెచ్ఎస్ యాజమాన్యాన్ని అభినందించారు. త్వరలోనే మైలవరంలో కూడా మరో జాబ్ మేళా నిర్వహిస్తారని పేర్కొన్నారు.

అమరావతి రాజధాని నిర్మాణంతో విస్త ృతంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు క ృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.34 వేల కోట్లతో అమరావతి నిర్మాణానికి పరిపాలన పరమైన అనుమతులు మంజూరు చేశారన్నారు. మన మైలవరం నియోజకవర్గం కూడా రాజధానికి అతి సమీపంలో ఉందన్నారు. గొల్లపూడి వద్ద వంతెన పూర్తయితే నిముషాల వ్యవధిలో అమరావతి చేరుకుంటామన్నారు. నిరుద్యోగ యువతకు ఆరు మాసాల్లో ఈ ప్రాంతంలో భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దీన్ని ఈ ప్రాంత ప్రజలు, ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాష్ట్రాన్ని నడిపించడం అంటే స్కూటర్, బస్సు, కారునో నడిపినంత సులభం కాదని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కి చురకలు వేశారు. పాలన అంటే రాష్ట్ర భవిష్యత్తుపై సమగ్రమైన అవగాహన, సరైన అంచనాలు ఉండాలన్నారు. విజన్ 2020తో ఉమ్మడి ఏపీని సీఎం చంద్రబాబు ప్రగతి పథంలో నడిపించారని గుర్తు చేశారు. చంద్రబాబునాయుడు గారి క ృషి కారణంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఐటి రంగంలో ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఏపీ రాజధాని అమరావతిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు క ృషి జరుగుతోందన్నారు

ఇప్పుడు తాజాగా స్వరా?ంధ్ర 2047 విజన్ తో నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు. హేతుబద్ధంగా లేని విభజించబడిన ఆంధ్రప్రదేశ్ని 2014లో దార్శనికులు సీఎం చంద్రబాబు గారు పక్కా ప్రణాళికలతో సమగ్ర అభివ ృద్ధికి ప్లాన్ చేస్తే, చంద్రబాబు గారిపై విక ృతమైన రీతిలో దుష్ప్రచారం చేశారని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి గారు ఈ ప్రాంతంపై కక్ష కట్టి ఉద్దేశపూర్వకంగా అభివ ృద్ధికి నిరోధకంగా



మారారన్నారు. అనుభవ రాహిత్యం, అవగాహన రాహిత్యంతో మూడు రాజధానులు పెట్టి ఏపీని అధోగతి పాలు చేశారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు రాకుండా అడ్డుకున్నారన్నారు. వై నాట్ 175 కాదని, వై నాట్ వన్ టైం సీఎం జగన్ అని ప్రజలు నిరూపించాలన్నారు. మరోమారు జగన్మోహన్ రెడ్డి గారికి సీఎంగా అవకాశం కల్పించకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలదేనన్నారు.

అమరావతి రాజధాని పరిధిలో అతి త్వరలో వెస్ట్ బైపాస్, రైల్వే లైన్లు, ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణాలతో విస్త ృతంగా అభివ ృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. వీటివల్ల కొందరు భూములు కోల్పోయినప్పటికీ ఎంతోమందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. సీఎం చంద్రబాబు గారి నాయకత్వంలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. నూతన ఏడాదికి అందరూ ఘనంగా స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. అందరూ ఐకమత్యంగా ఉండి ఏపీ పునర్నాణానికి క ృషి చేద్దామన్నారు.

యువతను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడితేనే ఉన్నత శిఖరాలను చేరుకుంటామన్నారు. లక్ష్య సాధనకు సునిశిత పరిశీలన, ఏకాగ్రత, పట్టుదల, సమయసూర్తి, కార్యదీక్ష అవశ్యమన్నారు.ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ముందుకు సాగాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మేక్ ఇన్ ఇండియాలో భాగంగా భారీగా పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నారన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి ఎంతోమంది గొప్ప వాళ్లుగా ఎదిగారన్నారు. జీవితంలో విజయం సాధించిన వారిని సూర్తిగా తీసుకోవాలన్నారు. దానికి అనుగుణంగా మన జీవితాలకు బంగారు బాట వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యం.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**గుంటూరు చీఫ్ బ్యూరో డిసెంబర్ 22 పల్లె వెలుగు** ఉమ్మడి క ృష?-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యమని లిప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులుఅన్నారు. గుంటూరు ఏటుకూరు రోడ్డు లోని వివాహ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన క ృష?- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఆత్మీయ సమావేశానికి లిప్రభుత్వ చీఫ్ విపు జీవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఏడాది మార్చిలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని కోరారు. సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , నక్క ఆనంద్ బాబు, ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.




# సి ఆర్ సి లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను మంత్రి రాంప్రసాద్ రెడ్డితో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానంద రావు



**రావులపాలెం చీఫ్ బ్యూరో డిసెంబర్ 22 పల్లె వెలుగు**

రావులపాలెం సి ఆర్ సి ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను కార్మిక,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.పోటీలో పాల్గొనే క్రీడాకారుల పరిచయం కార్యక్రమం అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే సత్యానందరావు లను సి ఆర్ సి సభ్యులు దుశ్శాలువాలు,పూలమాలలతో సత్కరించారు. ఈ సందరరేగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక వికాసం శారీర ద ృఢత్వం వస్తుందని మనిషికి క్రీడలకు అనుబంధం ఉందన్నారు ఆటలతోపాటు చదువులో కూడా ముందుండాలన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డీ సుబ్రహ్మణ్యం, ఆకుల రామక ృష?, గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా గ్రామ దేవతల ఉత్సవాలు జరగాలి - ఎమ్మెల్యే నల్లమిలి



**అనపర్తి చీఫ్ బ్యూరో డిసెంబర్ 22 పల్లె వెలుగు**

అనపర్తి వీరుళ్ళమ్మ అమ్మవారి జాతరకు రాట మంచి చేసిన నల్లమిల్లిలి

ఈ సందరరేగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి సందరరేగా అనపర్తిలో జరిగే వీరుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి నేడు రాట మంచి చేయడం జరిగిందిలి

గ్రామ దేవతలు భారతీయ సంస్కృతికి ప్రతీకలు. పూర్వకాలంలో అనేక వర్గాల మధ్య వైరుధ్యాలు, కులమతాల మధ్య విద్వేషాలు ఉండటం, పొట్టి శ్రీరాములు వంటి వారు దళితులకు ఆలయప్రవేశం కల్పించాలని నిరాహార దీక్షలు చేయడం వంటివి ఉండేవి.లి

ప్రజలంజరూ కలిసికట్టుగా నడవాలనే ఉద్దేశ్యంతో, ప్రజల మధ్య వైరుద్యాలను రూపు మాపాలనే ఉద్దేశ్యంతో నాడు గ్రామ దేవతల ఉత్సవాలను ఏర్పాటు చేసారులి

మిగిలిన దేవతల ఆలయాల గరాలేయాలలోకి భక్తుల ప్రవేశం ఉండదు కానీ గ్రామదేవతల ఆలయాల గరాలేయంలోకి ప్రవేశించి అమ్మవార్ల విగ్రహాలను స్ప ృశించే అవకాశం కల్పించారులి

ప్రజల మధ్య ఐకమత్యం వర్దిల్లాలి అందరూ కలిసికట్టుగా ఉత్సవాలు జరుపుకోవాలనే బ్రహ్మాండమైన ఆలోచనతో నాడు పూర్వీకులు గ్రామదేవతల వ్యవస్థని ఏర్పాటు చేసారులి

ఉత్సవాల తత్వం తెలుసుకుని ప్రవర్తించాలి తప్ప స్వంత ప్రయోజనాల కోసం వాడుకోవడం పెద్ద తప్పులి అనపర్తిలో వీరుళ్ళమ్మ గానీ, బాపనమ్మ ఉత్సవాలు గానీ అనేక సంవత్సరాలుగా జరుగుతున్నాయి. గత ఐదేళ్ళుగా ఉత్సవాల అసలు ఉద్దేశ్యం ప్రక్కనబెట్టి రాజకీయాలు చొప్పించడం దారుణమైన విషయంలి అమ్మవారి ఆరాధన ప్రధాన విషయం అయితే ఇక్కడ ఒక వ్యక్తి ఆరాధన, ఒక పార్టీ ఆరాధనకు ప్రాధాన్యం ఇవ్వడం క్షమించరానిదిలి గత పాలకులు ఉత్సవ కమిటీపై ఒత్తిడి తీసుకువచ్చి ఉత్సవాలను తమ పార్టీ ప్రచారానికి వినియోగించుకోవడం జరిగిందిలి

కొంతమంది వ్యక్తులను పిలవకపోవడం, కొంతమంది వ్యక్తులు, పార్టీలను ఇక్కడకు రాకూడదు అని ఆంక్షలు పెట్టడం అంటే అమ్మవారికి కూడా అపచారం చేసినట్లుగా భావించాలిలిగత ఐదేళ్ళుగా అనపర్తి నియోజకవర్గంలో ఏ ఆలయానికి కూడా ప్రతిపక్ష పార్టీ నాయకులను రాకూడదు అనే దుష్టరాజకీయం నాటి పాలకులు చేయడంతో ప్రజలలో అనేక అపోహలు ఏర్పడ్డాయి. విధిలేని పరిస్దితులలో ఉత్సవ కమిటీలు కూడా వారి ఆజ్ఞలకు తలవంచడం జరిగింది

లివ్యక్తి ఆరాధన అంటే భగవంతునికి అపచారం



చేసినట్లే. తెలిసి చేసారో తెలియక చేసారో ఉత్సవంలో ఒక వ్యక్తి పోటో పెట్టి చుక్కల్లోకెక్కినాడు అని పాడితే ప్రజలు నిజంగానే చుక్కలు చూపించడం జరిగింది

లిఉత్సవ నిర్వహణ కొందరు వ్యక్తలకో లేక కమిటీలకో లాభాలు చేకూర్చే విధంగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయాలి. జాతరలో అనేక ఎంటర్ టైన్మెంట్ కార్యక్రమాలలో దోపిడీపై గత యేడాది మేము ప్రస్తావించడం జరిగింది.

ఇవన్నీ సంపూర?ంగా చర్చించిన తర్వాత మాత్రమే నేను ఈ కార్యక్రమానికి ముందుకు రావడం జరిగింది. వినోద కార్యక్రమాలలో ధరలు ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఎటువంటి అవకతవకలు లేకుండా ఉత్సవం జరిపించేందుకు వీరుళ్ళమ్మ ఉత్సవ కమిటీ కూడా ముందుకు రావడం జరిగింది

ప్రజలందరికీ విజ్ఞప్తి చేసేదొక్కటే.. ఇక్కడ రాజకీయాలకు గానీ కులమతాలకు గానీ అతీతంగా అమ్మవారి ఉత్సవం జరగాలి. అందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తుంది

# ప్రత్యేక హెూదా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ వేదిక ఆదోనిలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలోని ఆదోని డివిజన్ కమిటీ కర్నూలు జిల్లా రాష్ట్ర కమిటీ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు భీమారెడ్డి మాట్లాడుతూ నిండు పార్లమెంట్లో ఆంధ్రప్రదేశ్ కు జరిగిన అన్యాయంపై ప్రత్యేక హెూదా తప్పనిసరి ఇస్తామని చెప్పడం జరిగింది.అయినప్పటికీ ఎటువంటి హెూదా అంశంపై మాట్లాడడం లేదు ఇలా అయితే రాష్ట్రం పూర్తిగా అంధకారంలో వెళ్ళిపోతుందని ఎలాగైనా రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రత్యేక హెూదా సాధించాలని చెప్పడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు రాష్ట్రం పూర్తిగా అంధకారంలో వెళ్ళిపోతుందని ఎలాగైనా రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రత్యేక హెూదా సాధించాలని చెప్పడం జరిగింది.జిల్లా అధ్యక్షుడు పవన్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అన్నది జీవం లాంటిదని ఈ రాష్ట్రానికి ఎలాగైనా ప్రత్యేక హెూదాని సాధించుకోవాలని ద ృఢమైన సంకల్పంతో అందరూ ముందుకు రావాలని రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధ ృతం చేయాలని తెలియజేయడం జరిగింది.రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి జరిగినటువంటి అన్యాయంపై న్యాయపోరాటం చేయాలని ప్రత్యేక హెూదాను సాధించాలని అవసరమైతే ఎటువంటి త్యాగానికైనా సిద్ధమేనని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో భవిష్యత్తు ప్రణాళికను చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి క ృష?,రాష్ట్ర ఉపాధ్యక్షుడు హుస్సేన్,మంత్రాలయం అధ్యక్షుడు బొంపల్లిఉసేని,ఎమ్మిగనూరు అధ్యక్షుడు త్యాగరాజు ఆదోని డివిజన్ అధ్యక్షుడు కల్లుకుంట రాజు,అలాగే రంగముని వీరేష్ సుధీర్, హనుమంతరెడ్డి పాల్గొనడం జరిగింది.



## నాడు పల్లెలో రైతు ఇంట్లో రాజసం... వ్యవసాయానికి తోడు నేడు యాంత్రికరణతో కనుమరుగవుతున్న బండ్లు

# గుర్తుందా మీకు...!



**జూపాడుబంగ్లా డిసెంబర్ 22 పల్లె వెలుగు** జోడెద్ల బండి గుర్తుందా.. నాడు గ్రామాల్లో రైతుల ఇంట ఉండేవి. అప్పట్లో మంచి ఎడ్ల జత బండి ఉండటం సామాజిక హోదాగా భావించేవారు. రైతు కుటుంబాలు ఎడ్లను, కన్నబిడ్డల్లా బండిని జాగ్రత్తగా చూసుకునేవారు. పల్లెటూర్లో ఎడ్ల బండి పై వెళుతూ మంచి అనుభూతిని పొందేవారు. పూర్వం రైతులకు చేదోడుగా ఉన్న ఎడ్ల బండ్లు యాంత్రిక విప్లవముతో కనుమరుగవుతున్నాయని ఆ తరం రైతులు చెబుతున్నారు. పశువుల ఎరువు పొలాలకు తరలించడం వ్యవసాయ పనిముట్లు సాగు భూమిలోకి తీసుకెళ్లేందుకు పంటలు వరిగడ్డి ఇళ్లకు తెచ్చుకోవటానికి ఎడ్లబండ్లనే ఉపయోగించేవారు. ఎడ్ల బండి లేకుండా వ్యవసాయం నరిచేది కాదు. ఇంకా పెళ్లిళ్లకు తీర్థయాత్రలకు ఎడ్లబండ్లు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచేవి. వీధిలోకి ఇంట్లో పెళ్లి అయితే వీధిలో ఉండే ఎడ్లబండ్లు అన్ని కట్టి తంతుకో తమ వంతు సహకారం అందించేవారు. క్షేత్రాలకు వెళ్లాలంటే కూడుకట్టి ఎడ్లబండ్లను అలంకరించి వాటిలోనే ప్రయాణించేవారు.

ౢా డాక్టర్లు వచ్చాక.... బండ్లు మాయం: వ్యవసాయానికి ట్రాక్టర్ల వచ్చాక ఎడ్లబండ్లు వాడకం క్రమంగా తగ్గుతూ వచ్చింది. 25 ఏళ్ల క్రితం వరకు గ్రామాల్లో భూస్వాములకు పెద్ద రైతులకు మాత్రమే ట్రాక్టర్లు ఉండేవి. చిన్న రైతులు ఎడ్లబండ్లతోనే వ్యవసాయం చేసుకునేవారు. వ్యవసాయం యాంత్రికరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో గ్రామాల్లో వ్యవసాయ సహకార పరపతి సంఘాలు బ్యాంకులు రైతులకు ట్రాక్టర్లు కొనుగోలు రుణాలు ఇవ్వడంతో అన్ని ఊర్లలో ట్రాక్టర్ల సంఖ్య బాగా పెరిగింది. వ్యవసాయ పనులన్నిటికీ డాక్టర్లు అందుబాటులోకి వచ్చాయి. పశుగాసం కూలీల కొరత తదితర కారణాల వలన రైతులకు పశు పోషణ భారమైంది. దాదాపు రైతులందరూ పశువులను అమ్మి వ్యవసాయ పనులన్నీ కిరాయి ట్రాక్టర్లతో చేయించుకుంటున్నారు. దీనితో ఎడ్లబండ్లకు కాలం చెల్లుతున్నది. ప్రస్తుతం జూపాడుబంగ్లా మండలంలోని 12 గ్రామాల్లో కేవలం 100 ఎడ్ల బండ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి

# ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక పరిమళాలు..

**- రెండో రోజు వైభవోపేతంగా సాగుతున్న భవానీ దీక్షా విరమణలు**

**- భక్తులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించిన రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత**

**- కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పర్యవేక్షించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు**





**విజయవాడ చీఫ్ బ్యూరో డిసెంబర్ 22 పల్లె వెలుగు** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో భవాని దీక్షా విరమణలు రెండో రోజు ఆధ్యాత్మిక పరిమళాల మధ్య ఘనంగా జరుగుతున్నాయి. వేకువజామున మూడు గంటల నుంచే వేలాది మంది భవానీ భక్తులు గిరి ప్రదక్షిణ చేసుకొని అనంతరం అమ్మవారిని దర్శించుకొని, మాల విరమణ చేశారు. ఆదివారం రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మోడల్ గెస్ట్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం (ఐసీసీసీ) కార్యకలాపాలను పరిశీలించారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, డీసీపీ గౌతమి శాలి తదితరులతో కలిసి కమాండ్ కంట్రోల్ కేంద్రం (ఐసీసీసీ) నుంచి పర్యవేక్షించారు. సీసీటీవీలు, డ్రోన్ విజువల్స్ ద్వారా నిరీక్షణ పాయింట్లతో పాటు పార్కింగ్, క్యూలైన్లు, ఘాట్లు, దర్శనం, ప్రసాదం కౌంటర్లు, హోమ గుండాలు, గిరి ప్రదక్షిణ, అన్న ప్రసాదం పంపిణీ పాయింట్ల వద్ద రద్దీని, భక్తులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులు ఒకవేళ తప్పిపోతే వారి జాడను వెంటనే తెలుసుకునేందుకు ఈసారి దుర్గమ్మ ఆలయం అందుబాటులోకి తెచ్చిన చైల్డ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎస్)పై భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తొలిరోజు రాత్రి 11 గంటలు నాటికి మొత్తం 1,960 మంది చిన్నారులకు క్యూఆర్ కోడ్ ట్యాగ్‌లు వేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు, భక్తుల భద్రతకు పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు, నిఘా ఏర్పాటు చేసింది. అంతకంతకు భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లు క్షేత్రస్థాయి బ ృందాలను ప్రత్యేక కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా అప్రమత్తం చేస్తున్నారు. అన్ని లైన్లలో ఉచిత దర్శన సౌకర్యాన్ని భక్తులు ఉపయోగించుకుంటున్నారు. అత్యంత ముఖ్యమైన పారిశుధ్యం, తాగునీరు తదితర ఏర్పాట్లను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, ఆలయ ఈవో కేఎస్ రామరావు తదితరులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.



## రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం.

**రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం.**

**గండికోట నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టి తీసుకువెళ్తాం.**

**-రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రినిమ్మల రామానాయుడు**





**కొండాపురం- కడప చీఫ్ బ్యూరో డిసెంబరు,22 పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో రాష్ట్రాన్ని సస్యశ్యామలం, అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

ఆదివారం కొండాపురం మండలం గండికోట ప్రాజెక్టు ను జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, జలవనరుల శాఖ అధికారులతో కలిసి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు.

ఈ సందరరేగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివ ృద్ధి జరగక నిర్వీర్యం చేశారని, అన్ని రంగాలను అభివ ృద్ధి చేయక ముఖ్యంగా నీటిపారుదల శాఖను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగినటువంటి పరిస్థితుల్లో ఆరోజు 2014లో వ్యవసాయ క్రమమైన రాష్ట్రం అనేటటువంటి ఉద్దేశంతో ఇరిగేషన్ శాఖకు అత్యంత ప్రాధాన్యత ఆరోజు 2014- 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోజు ఇచ్చినటువంటి పరిస్థితి మీ అందరికీ తెలుసునని అన్నారు. మరి అటువంటి స్థితి నుంచి 2019- 2024 గత ఐదు సంవత్సరాల పరిపాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి దానిలో ఇరిగేషన్ కూడా మనందరికి కూడా తెలుసు ఎందుకంటే మీ అందరూ చూశారని అన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో ఇరిగేషన్ శాఖను నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఎక్కడ కూడా ఒక ఇరిగేషన్ కి సంబంధించి ఒక రిజర్వాయర్ గాని ఎక్కడ కూడా చేయలేని పరిస్థితిగా ఆఖరికి లాకులు షట్టర్స్ డోర్స్, కనీసం మీకు తెలియనటువంటి పరిస్థితి అని అన్నారు. ఇరిగేషన్ను నిర్లక్ష్యం చేయడం అంటే వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసినట్లే అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రతి వర్షపు నీటి బొట్టు ను ఒడిసిపట్టి ప్రతి ఆఖరి ఎకరా వరకు తీసుకువెళ్లాలని, త్రాగునీరును అందించాలని ఉద్దేశంతో ముందుకెళు న్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం వరకు 95 శాతం రిజర్వాయర్లను నీటితో నింపడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని చెరువులను నీటితో నింపడం జరుగుతుందని అన్నారు. వాటర్ మేనేజ్మెంట్ పరొక్ట్ గా చేయడం వల్లనే జిల్లాలో ఉన్న 250 చెరువులను నీటితో నింపడం సాధ్యమైందన్నారు. గండికోట నిర్వాసితులకు సంబంధించి సమస్యలు, నష్టపరిహారాలు, ఆర్ అండ్ ఆర్ తదితరాలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందని, రతనాల సీమగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు.

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివ ృద్ధి జరగక పోయిందని, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో అభివ ృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. గండికోట నిర్వాసితుల కు సంబంధించి ప్రభుత్వంతో చర్చలు జరిపి నష్టపరిహారాలను అందించేందుకు క ృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు.అనంతరం గండికోట నిర్వాసితుల నుండి రాష్ట్ర జలవనుల శాఖ మంత్రివర్యులు అర్జీలు స్వీకరించి తమ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు.

తొలుత మంత్రి గండికోట ప్రాజెక్టును సందర్శించి జల వనరుల శాఖ అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో వనరుల శాఖ సీఈ శ్రీనివాసులు, ఎస్ఈ లు మల్లికార్జున రెడ్డి, వెంకటరామయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ, జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి వాహనదారుడు రోడ్డునిబంధనలు పాటించాలి



**కొత్తపల్లి: డిసెంబర్ 22 పల్లె వెలుగు** వాహనం కలిగిన ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా రోడ్డునిబంధనలు పాటించాలని ఎస్ఐ ఎం.కేశవ సూచించారు. ఆదివారం మండల పరిధిలోని దుద్యాల గ్రామ శివారుల్లో వాహనాల తనిఖీ నిర్వహించి, వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంబదరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. వాహనాల తనిఖీ నిర్వహించి సరైన ద ృవపత్రాలు లేని వాహనదారులకు జరిమాన విధించామన్నారు. స్పెషల్ డ్రైవ్లో భాగంగా రహదారి భద్రత, రోడ్డుప్రమాదాలు, హెల్మెట్ వాడకం, వయస్సు లేని వారికి వాహనాలు ఇవ్వడం ద్వారా కలిగే దుష్ప్రయోజనాలను వాహనదారులకు అవగాహన కల్పించామన్నారు. రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించపోతే శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## బేతంచెర్ల నుండి విజయవాడ కు బయలుదేరిన భవాని మాలాధారులు.



**బేతంచెర్ల డిసెంబర్ 22 పల్లె వెలుగు.** బేతంచెర్ల పట్టణం శివారులో గల, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం నందు. భవానీ మాలాధారుల మండల దీక్షలు ముగింపు సందర్బంగా,ఆదివారం నాడు దాతల సహకారంతో, భవాని స్వాములకు భిక్షా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భిక్షా కార్యక్రమానికి సహకరించిన దాతలకు గురుస్వాములు టైలర్ రాముడు, సూరిబాబులు క ృతజ్ఞతలు తెలిపారు. గురుస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాముల ఆధ్వర్యంలో భవాని మాలాధారులు బేతంచెర్ల నుండి విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

## మాలల ఆరాధ్య దైవం పివి రావు 19 వర్ధంతి




**జూపాడుబంగ్లా డిసెంబర్ 22 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత పివి రావు19 వర్ధంతి మాల మహానాడు ఆఫీసులో పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా మాల మహానాడు డివిజన్ కార్యదర్శి నాగేష్, సీనియర్ నాయకుడు డాక్టర్ రాజు మాట్లాడుతూ మాల జాతి కోసం ప్రాణాలు అర్పించిన పివి రావు త్యాగఫలం వ ృధా కానివ్వమని ప్రతి వ క్త తమ ప్రసంగంలో స్పష్టం చేశారు. దళితుల హక్కుల కోసం దళితుల ఐక్యత కోసం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా మాల మహానాడుని స్థాపించిన మహానుభావుడు స్వర్గీయ పివి నరసింహారావు అని కొనియాడారు. బహుజన హక్కుల కోసం ఎంతగానో క ృషి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల సుంకన్న వెంకటస్వామి సీనియర్ నాయకుడు బొంటెక్ మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**పల్లె వెలుగు /చాగలమర్రి న్యూస్ :** ఉయ్యాలవాడ మండలం వాస్తవ్యులు కీ. శె.పసారపు క ృష?మూర్తి వర్ధంతి సందరరేగా నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం నగల్లపాడు వ ృద్ధాశ్రమంలో వ ృద్ధులకు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పసారపు సుధీర్ , భువనేశ్వరి , సుమన శ్రీ , అంగడి ప్రసాద్ , నాని , కుటుంబ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక కట్టడాల పరిరక్షణకు చర్యలు



## సిద్ధవటం కోటను సందర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

**కడప చీఫ్ బ్యూరో డిసెంబర్ 22: పల్లె వెలుగు** చారిత్రక కట్టడాలను పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పర్యాటక సంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు.

ఆదివారం జిల్లా పర్యటనలో భాగంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరువ శ్రీధర్, పర్యాటక అధికారులతో కలిసి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ సిద్ధవటం కోటను సందర్శించారు.

ఈ సందరరేగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.... చారిత్రక వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రెండో శతాబ్దం నాటి మట్లి రాజులు నిర్మించిన అదుతేమైన సిద్ధపటం కోట లోని శివాలయం మసీదు, పరిశీలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారాలతో పర్యాటక ప్రాంతాలను అభివ ృద్ధి చేస్తున్నామన్నారు. పర్యాటక ప్రాంతాల అభివ ృద్ధి కోసం పి పి పి మోడల్ లో ఇన్వెస్టర్ల తో ఇటీవలే సమావేశం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. సిద్ధవటం కోట చుట్టూ ఉన్న దేవాలయాలను పరిరక్షించి వాటిని అభివ ృద్ధి చేస్తామన్నారు. అలాగే ఈ ప్రాంతంలో సఫారీ,బోటింగ్, రెస్టారెంట్, సర్యూట్ పద్ధతిలో అభివ ృద్ధి చేసేందుకు క ృషి చేస్తామని తెలిపారు. సిద్ధవటం కోటలోని శిథిలావస్థకు చేరుకున్న వాటికి మరమ్మతులు చేపడతామని తెలిపారు. అలాగే ఇక్కడికి వచ్చే పర్యాటకులు బస చేసి ఇక్కడి ప్రాంతాలను సందర్శించుకునే విధంగా అభివ ృద్ధి చేస్తామని తెలిపారు. తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తోందని అన్నారు.జిల్లాలోని గండికోటకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సహకారం అందించిందని అలాగే ఇతర ప్రాంతాల్లో కూడా సహకారాన్ని తీసుకొని ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, వెల్నెస్ టూరిజం లను అభివ ృద్ధి చేస్తామని తెలిపారు.రాష్ట్రంలో అన్ని పర్యాటక ప్రాంతాలను అభివ ృద్ధి చేసి చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం తీసుకున్నస్తామని



అన్నారు..జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వాటిని అంచెలంచెలుగా అభివ ృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

ముందుగా సిద్ధవటం కోటలో కాలినడకన పలు ప్రదేశాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రబీ వరి నారుమడులలో చేపట్టాల్సిన యాజమాన్యం..



**వెలుగోడు డిసెంబర్ 22 పల్లె వెలుగు :** బోయ రేవుల, వెలుగోడు గ్రామలలో వరినారుమడులను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పరిశీలించారు.

వారు మాట్లాడుతూ నీటి సౌకర్యం ఉన్న చోట రైతులు రబీ వరిసాగుకు సిద్ధమయ్యారు, ఇప్పటికే వరి నారుమడులు పోసుకున్నారు, కొన్ని ప్రాంతాల్లో నేరుగా వెదజల్లే పద్ధతిలో వరిసాగుకు సిద్ధమవుతున్నారు. అయితే రాత్రి పూట ఊషో?గ్రతులు పడిపోతున్నాయి, ఈ ప్రభావం వరినారుమడులపై పడే అవకాశం ఉందని, చల్లగాలులు మంచు నుండి నారును సంరక్షించుకుంటే ఆరోగ్యంగా పెరిగి సకాలంలో చేతికి అందుతుంది. ఇందుకు నారుమడి పోసేటప్పటి నుండి నారును ప్రధాన పొలంలో నాటే వరకు రైతులు తగిన మెళకువలు పాటించాలని ఏఓ రైతులను సూచిస్తున్నారు. ఒక ఎకరా నారుమడికి నత్రజని 2 కిలో భాస్వరం 2 కిలో పొటాష్ 1 కిలో పశువుల ఎరువు లేదా వర్మీ కంపోస్ట్ 2 క్వింటాలు నత్రజని 1 కేజీ మ్యాంకోజెబ్ ం కార్బెండిజమ్ 2 గ్రా జింకు దాతు లోపం నివారణ ఎకరా నారుమడికి జింక్ సలేఫేట్ 500 గ్రా. వేసుకోవాలని ఏఓ పవన్ తెలిపారు.రబిలో చాలా చేసిన పంటలకు డిసెంబర్ 31 లోగా పంట బీమా ప్రీమియం చెల్లించి పంట బీమా సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి రామక ృష? రైతులు వీరభద్రుడు శ్రీరాములు పాల్గొన్నారు.

# హెల్మెట్ బరువు కాదు... ప్రాణాలకు రక్షణ

### ఎస్ ఐ. ఎస్. లక్ష్మీనారాయణ
### హెల్మెట్ వాడకపోవడంతోనే ప్రాణాలు గాలిలోకి
### హెల్మెట్ పై ఆసక్తి చూపని వాహనదారులు

**జూపాడు బంగ్లా డిసెంబర్ 22 పల్లె వెలుగు** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం తో పాటుగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం తప్పనిసరి అని జూపాడుబంగ్లా ఎస్ ఐ ఎస్. లక్ష్మీనారాయణ అన్నారు. ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదాల్లో .. తలకు హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే .. మరణాలు సంభవిస్తున్నాయి. హెల్మెట్ పెట్టుకోవడం తలకు బార మనో..? లేకపోతే వెంట్రుకలు చెదిరిపోయి తమ అందం దెబ్బతింటుందని? కారణంతో సాధారణంగా ఎక్కువ మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం లేదు. ద్విచక్ర వాహనాలను రూ లక్షలతో కొనుగోలు చేసి రూ వెయ్యి లోపు ఖర్చయ్యే హెల్మెట్ ను కొనుగోలు చేసేందుకు వెనుకాడుతుంటారు. కాళ్లు, చేతులు, ఇతర శరీర భాగాలు, గాయపడిన బతకవచ్చు శరీరం మీద చిన్న గాటు లేకున్నా.. సరాసరి తల నేలకు తగలడమో? దెబ్బ తలకే తాకడము వల్ల పలువురు మ ృత్యువాత పడుతున్నారు. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ వాడకపోవడంతో హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ద్విచక్ర వాహనము నడిపే వ్యక్తి కాకుండా... వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొంది . అలా చేయకుంటే కఠినముగా జరిమానాలు విధించడంతోపాటు కేసులు నమోదు చేయాలని పోలీసులనుఆదేశించింది. ప్రస్తుతం సమాజంలో మోటార్ బైక్ తప్పనిసరి అయింది. ఒక్క ఇంటికి ఒకటి లేదా రెండు బైకులు ఉంటున్నాయి. కాలానుగుణంగా పెరుగుతున్న వాహనాలతో పాటు ప్రమాదాలు కూడా అంతే సంఖ్యలో జరుగుతున్నాయి. అతివేగం నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగి ప్రాణాలు పోతున్నాయి. అయినా నిబంధనలను లెక్క పెట్టక హెల్మెట్ ధరించకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ప్రాణాలకు ముప్పు కలుగుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం హెల్మెట్ తప్పనిసరి అని నిబంధనలు పెట్టిన పాటించేవారు కరువయ్యారు. ప్రారంభంలో అవగాహన పెంచుకుని హెల్మెట్ ధరించిన ఆ తర్వాత పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది . ప్రజల్లో అవగాహన కల్పిస్తూ లైసెన్సులు తప్పనిసరి కలిగి ఉండాలని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల్లో మోటార్ బైక్ నడిపే వారే అధికముగా బాధితులు అవుతున్నారు. బైకులు ఇతర వాహనాలు ఢీ కొట్టిన సంఘటనలో కొందరు వాహనచోదకులకు తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మ ృతి చెందుతున్నారు. మరికొందరు గాయాలపాలైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరికొందరు చికిత్స పొందుతూ మ ృతి చెందిన వారు ఉన్నారు. కాలు చేయి విరిగిన శస్త్ర చికిత్స ద్వారా అతికిస్తారు కానీ తలకు బలమైన దెబ్బ తగలగానే ప్రాణం పోయే ప్రమాదం ఉంది జీవితానికి అత్యంత భద్రత కల్పించే హెల్మెట్ విషయంలో మాత్రం అశ్రద్ధ కనబరుస్తున్నారని అందుచేత నాసిరకం తక్కువ ధరకు వచ్చే హెల్మెట్ లేనిపోని ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మంచి హెల్మెంట్ కొనుగోలు చేసి తన ప్రాణాలను రక్షించుకోవలసిన ఉంది ప్రమాదాలు జరిగినప్పుడు తలకు దెబ్బలు తగలకుండా కాపాడుతుంది.

ౕప్రయోజనాలు... హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగిన ప్రాణాపాయం తప్పుతుంది ప్రయాణం సమయంలో కళ్ళల్లో దుమ్ము ధూళి



పడకుండా జాగ్రత్త పడవచ్చు అంతేకాకుండా ధ్వని గాలి కాలుష్యం నుండి కాపాడుతుంది

హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలి:- రహదారి ప్రమాదా లో తలకు గాయాలై మ ృత్యువాత పడుతున్న కేసులు అధికముగా ఉంటున్నాయి ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి ప్రమాదం జరిగినప్పుడు వాహనం నడిపే వారి ప్రాణాలను కాపాడుతుంది. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు వాహనచోదకులకు అవగాహనా కల్పిస్తున్నాము. నిర్లక్ష్యంగా వ్యవహరించిన నా వారిపై అపరాధ రుసుము విధిస్తున్నాము.

జూపాడుబంగ్లా ఎస్ఐ . ఎస్ లక్ష్మీనారాయణ

## విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిద్దాం.

### పూర్వ విద్యార్థుల సంఘం



**పాములపాడు డిసెంబర్ 22 పల్లె వెలుగ** పాములపాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల విద్యాభివ ృద్ధికి తోడ్పాటు అందించేందుకు తమ వంతు క ృషి చేద్దామని పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి చల్లా జయశంకర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఏఎన్ఆర్ జడ్పీహెచ్ స్కూల్ ఆ సంఘం అధ్యక్షుడు నాగేంద్ర చారి అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆ సంఘం కోశాధికారి అచ్యుతరావు విద్యార్థులను ప్రోత్సహించేందుకు పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ, త ృతీయ నగదు బహుమతులు వరుసగా ?15,000, ?10,000 ?.5,000 చొప్పున సంఘం తరపున ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పాఠశాల అభివ ృద్ధికి ప్రతి ఒక పూర్వ విద్యార్థి సహకారం అందించాలని చెప్పారు. సంఘంలో సభ్యత్వం కోసం ?. 365 రూపాయలు చెల్లించాలని కోరారు. నిబంధన ప్రకారం ఈ సంఘం కొనసాగుతుందని వివరించారు. ప్రభుత్వం అందించే పథకాలతో పాటు మన వంతుగా విద్యార్థుల కోసం ఉన్నత విద్యను అభ్యసించేందుకు సహకారం అందిద్దామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల్లో సుమారు పేద విద్యార్థులే ఉంటారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తల్లిదండ్రులు కూడా దాదాపుగా వ్యవసాయ కూలీలే అధికంగా ఉంటారు. కాబట్టి ప్రతి పూర్వ విద్యార్థి కూడా తమ వంతు బాధ్యతగా విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు క ృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు ముందు అన్ని సబ్జెక్టుల పైన ఒక పరీక్ష నిర్వహించి, వారికి బహుమతులు ఇచ్చి ప్రోత్సహిద్దామని తెలిపారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు ఈ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు వెంకటేశ్వరరావు, దేవ భూషణం, ఇస్మాయిల్, పుల్లయ్య, శ్రీనివాసులు, మౌలా హుస్సేన్, సాయి క ృష?, నాగ శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

# చాగలమర్రి లో మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్ :**

మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయములో ఉచిత మెగా వైద్య శిబిరం సుంకు ఆశ్వర్థము శెట్టి - అచ్చమ్మ జ్ఞాపకార్థం సుంకు పార్థసారథి - వసుందరమ్మ చారిటీస్ వారి సేవతో నిర్వహించారు.అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షుడు సుంకు జనార్ధన్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సభ ఆధ్వర్యములో ప్రముఖ వైద్య నిపుణలచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాదాపుగా 800అందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఈసీజీ , ఈసీవో, పలు రకాల వ్యాధులకు మందులు ఉచితంగానే పంపిణీ చేశామని తెలిపారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో చెవి , ముక్కు , గొంతు వ్యాధి వైద్య నిపుణులు డా.సి.మనిదీప్ , రోహిత్ , గుండె వైద్య నిపుణులు డా.మురళీ క ృష? (ఇండస్ గుండె ఆసుపత్రి ) , ఎముకల వైద్య నిపుణులు డా .జప్రుల్లా , జె.వికాస్ , నరాల స్పెషలిస్ట్ డా.భారతీ రెడ్డి , భరత్ కుమార్ రెడ్డి , స్త్రీల వ్యాధుల వైద్య నిపుణులు డా.అనుష , గైనకాలని వైద్య నిపుణులు డా.సౌజన్య , చర్మ వ్యాధి వైద్య నిపుణులు డా. ఎ జనార్ధన్ , దంత వైద్య నిపుణులు డా. యస్.నరసింహ రావు , జనరల్ ఫిజిషియన్ వైద్య నిపుణులు డా .శివ , నాగార్జున , జనరల్ సర్జన్ వైద్య నిపుణులు డా.రామచంద్ర , నీలా ప్రసాద్ , కంటి వైద్య నిపుణులు డా.విజయభాస్కర్ రెడ్డి , చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. నయన్ బాబా , చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.భూపాలం వేంకటేశ్వర రావు , సివిల్ అసిస్టెంట్ సర్జన్ ( స్పెషలిస్టు ఫిజియోథెరపీ వైద్యులు ) డా. బి వికాస్ , వైద్య సేవలు అనంతరం డాక్టర్లకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యములో శాలువ కప్పి , మెమెంటో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు వంకధార లక్ష్మణ బాబు , అయ్యప్ప స్వామి సేవా సమాజం అధ్యక్షుడు సుంకు జనార్ధన్ , శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు జూటూరు ఉదయ్ కుమార్ , అవోప అధ్యక్షుడు సుంకు రాజేష్ , కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి పొట్టేళ్ల పందెంలు

**పాములపాడు డిసెంబర్ 22 పల్లె వెలుగు**-:మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో క్రిస్మస్ పండుగ సందరరేగా డిసెంబర్ 26వ తేదీ గురువారం జిల్లాస్థాయి పొట్టేళ్ల పందెం లను నిర్వహిస్తున్నట్లు ఆర్ సి ఎం పెద్దలు అండ్ యూత్ తెలిపారు పన్నెంలలో గెలుపొందిన పొట్టేళ్లకు మొదటి బహుమతి పదివేల రూపాయలు రెండవ బహుమతి 8000 రూపాయలు మూడో బహుమతి రెండవ బహుమతి దాతలు (డిసి చైర్మన్ నంద్యాల) తిమ్మారెడ్డి మూడో బహుమతి 5000 రూపాయలు బహుమతి దాత గుండ్రెడ్డి మోహన్ రెడ్డి పొట్టేళ్ల పందెములను నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయ సూర్య ప్రారంభించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాములపాడు ఎస్సై సురేష్ బాబు మండల టిడిపి నాయకులు తిమ్మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మోహన్ రెడ్డి స్వాములు ఎంఆర్పిఎస్ పాల్గొననున్నారని పొట్టేళ్ల పందాల నిర్వాహకులు తెలిపారు పోటీలలో పాల్గొని కలిసిన వారు 200 రూపాయలు ఇంటర్ ఫీజు చెల్లించి పేరును నమోదు చేసుకోవాలని కోరారు

# నేత్ర వైద్యుల ప్రాంతీయ వైజ్ఞానిక సదస్సు






**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 22. పల్లె వెలుగు**):నంద్యాల,కర్నూలు జిల్లాల నేత్ర వైద్యుల సంఘాల సంయుక్త నిర్వహణలో ఆదివారం స్థానిక మధుమణి ఆసుపత్రి సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ నేత్ర వైద్యుల సంఘం ఆధ్వర్యంలో, ఆప్తాల్మిక్ సొసైటీ అకాడమిక్ రీసెర్చ్ కమిటీ పర్యవేక్షణలో నేత్ర వైద్యుల కోసం" కంటిలో గ్లకోమా సమస్యలు" అన్న అంశంపై ప్రాంతీయ వైజ్ఞానిక వైద్య సదస్సు నిర్వహించారు.

నంద్యాల జిల్లా నేత్ర వైద్యుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్బారెడ్డి అధ్యక్షతన, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర రెడ్డి, చీఫ్ పాట్రన్ డాక్టర్ జగన్మోహన్ నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ నర్సిరెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మహిళా వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రాష్ట్ర ఆప్తాల్మిక్ సొసైటీ అకాడమిక్ రీసెర్చ్ కమిటీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.

ఈ సందరరేగా డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ అన్ని విభాగాల వైద్యులు నిరంతరం వైజ్ఞానిక సదస్సులు నిర్వహించడం ద్వారా తమ వైద్య విజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాలని,ఆధునిక వైద్య విధానాలు,నూతన పరికరాల గురించి అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. డాక్టర్ లక్ష్మీ సౌజన్య మాట్లాడుతూ నంద్యాలలో ప్రాంతీయ నేత్రవైద్యుల వైజ్ఞానిక సదస్సు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ప్రత్యేక వైద్య విభాగాలలో ఒక్కోసారి ఒక అంశం మీద ప్రత్యేక సదస్సులు నిర్వహించడం ఆ జబ్బులపై లోతైన అవగాహన కల్పిస్తుందన్నారు.

నిర్వాహక కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర రెడ్డి, చీఫ్ పాట్రన్ డాక్టర్ జగన్మోహన్, కర్నూలు జిల్లా నేత్ర వైద్యుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ నర్సిరెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ నాగ సురేష్, డాక్టర్ సంజీవ్ సభలో ప్రసంగిస్తూ యువ నేత్ర వైద్యుల కోసం నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలు తరచూ నిర్వహించి వారికి ఆధునిక చికిత్స విధానాలపై కార్యశాలలు నిర్వహిస్తామని తెలిపారు. తద్వారా ప్రజలకు ఆధునిక నేత్ర వైద్యాన్ని అందిస్తామన్నారు.

ఈ సదస్సులో వివిధ అంశాలపై ప్రత్యేక వక్తలుగా పాల్గొన్న

ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ క్రాంతి, డాక్టర్ మదన్మోహన్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ విజయ, డాక్టర్ సింధూర మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో ఉపన్యసించారు.

వక్తలను ఆహ్వాన కమిటీ తరఫున సత్కరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల, కర్నూలు ,అనంతపురం తదితర జిల్లాల నుండి నేత్ర వైద్యులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు డ్రోన్ వినియోగం-ఎస్సై

## గ్రామ శివారులలో డ్రోన్ కెమెరాలతో నిఘా -:





**పాములపాడు డిసెంబర్ 22 పల్లె వెలుగు** – :నేరాలను నియంత్రించేందుకు డ్రోన్లను ఉపయోగిస్తున్నట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు ఆదివారం పాములపాడు గ్రామ శివారు ప్రాంతాలలో

నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ మరియు ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి సూచనలతో పాములపాడు గ్రామ శివారులలో నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు .

ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశామని అన్నారు. ఘటనా స్థలాలకు వెళ్లకుండా తాము ఉన్నచోటు నుంచే నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు







**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 22. పల్లె వెలుగు**):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా సూచనలతో నేడు నంద్యాల ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మోటర్ వాహన చట్టం నిబంధనల గురించి ఆటో డ్రైవర్లకు మరియు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందరరేగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ప్రయాణికులను రవాణా చేస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకండి.యువకులు అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు.మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహానాలు నడపడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారుప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలన్నారు.మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ ఇందులో 15 మంది మైనర్లకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ మరియు తల్లితండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించాలని హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం జరిమానా విధించడం జరిగింది.మద్యం సేవించి వాహనాలు నడపరాదు, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు, పరిమితికి మించి వాహనాలలో వెళ్ళకుండా పలు జాగ్రత్తలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు.

# నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్సర్చ్ ఆపరేషన్ నిర్వహణ

## -13 మోటార్ సైకిళ్ళు స్వాధీనం

## -2 టౌన్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 22. పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు తెల్లవారుజామున రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ , స్థానిక పోలీసులు సిబ్బంది బ ృందాలుగా ఏర్పడి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వనగర్ నందు కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వనగర్ నందు నేర చరిత్ర గలవారు మరియు అనుమానితులు, రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఇందులో సరైన ధ్రువపత్రాలు లేని 13 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్న జరిగింది.ఈ సందరరేగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

# సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్

## -ప్రజాశాంతికి భంగం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 22. పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గల రౌడీ షీటర్ లను కేటగిరీలుగా విభజించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో జీవించాలి. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనరాదు.నిరంతరం రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచడం కొరకు పోలీస్ అధికారులతో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.కౌన్సిలింగ్ కొరకు రానివారు తప్పనిసరిగా సహేతుకమైన కారణం పోలీస్ అధికారులకు తెలియజేయాలి.



# రహదారి భద్రత - రోడ్డు ప్రమాదాలు - హెల్మెట్ వాడకం" పై అవగాహన



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 22 . పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ మరియు ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి సూచనలతో కొత్తపల్లె సబ్ ఇన్స్పెక్టర్ కేశవ ఆధ్వర్యంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దుద్యాల గ్రామము బయట వాహనాల తనిఖీ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ స్పెషల్ డ్రైవ్ భాగంగా రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు వేసి, ఫైన్ అమౌంట్ వసూలు చేయడంతో పాటు "రహదారి భద్రత - రోడ్డు ప్రమాదాలు - హెల్మెట్ వాడకం" పై అవగాహన సదస్సు నిర్వహించడమైనది.





# అజ్మీర్ దర్గా ఉరుసుకు వెళ్లే భక్తులకు ప్రత్యేక రైలు.

### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల బ్యూరో. డిసెంబర్ 22. పల్లె వెలుగు : నంద్యాల పార్లమెంటు లోని ముస్లింలకు రైల్వే శాఖ శుభవార్త అందించిందని, నంద్యాల జిల్లా లోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ మీదుగా అజ్మీర్ ఉరుసు కోసం వెళ్ళే భక్తులకు కేంద్ర రైల్వే శాఖ స్పెషల్ రైలు సౌకర్యంకల్పించిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.ఆదివారం ఆమె మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే. ట్రెయిన్ నెంబర్ 07119/07120 తిరుపతి - మదార్ జంక్షన్ - తిరుపతి రైలు నంద్యాల జిల్లా లోని డోన్ జంక్షన్ రైల్వే స్టేషన్ నుండి 02-01-25(గురువారం) మధ్యానం 1:50 కు బయలుదేరి అజ్మీర్ కి 04-01-25 శనివారం రోజు ఉదయం 4 గంటలకు చేరుకుంటుందని, అజ్మీర్ లోని ఉరుసు తదనంతరం మళ్ళీ తిరుగుప్రయానం లో 09-01-25 (గురువారం) ఉదయం 4:30 గంటలకు అజ్మీర్ లో బయలు దేరి డోన్ జంక్షన్ కి 10-01-25(శుక్రవారం) మధ్యానం 2:35 గంటలకు చేరుకుంటుందని, ఈ రైలు కర్నూలు, కాచిగూడ, నాగపూర్, భోపాల్ మార్గంలో అజ్మీర్ కు వెళ్తుంద అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఇదే రైలు కర్నూలు మీదుగా వెళ్తుందని కాబట్టి నంద్యాల జిల్లా వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయాణం చేయవచ్చుననీ,

నంద్యాల జిల్లా ముస్లింలు, అజ్మీర్ ఉరుసుకు వెళ్లే భక్తులు ఈ ప్రత్యేక రైలును ఉపయోగించు కోవాలని ఆమె కోరారు.



## నేడు కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 22 . పల్లె వెలుగు :ఈ నెల 23వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 23వ తేదీ ఉదయం 9-15 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇద్దరి అందులకు వెలుగును నింపిన శేగు అనసూయమ్మ.





### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో 14వ నేత్రదాన సేకరణ కార్యక్రమం.

సిరివెళ్ల,డిసెంబర్ 22, పల్లె వెలుగు ఆయుష్ యోగ సేవా సమితి నిత్యసాధకులు శేగు రామ సుబ్బయ్య తల్లి శేగు అనసూ యమ్మ ఈనెల 22వ తేదీన ఉదయం స్వర్గస్తులయ్యారు.

రామసుబ్బయ్య వెంటనే స్పందించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ కి వెంటనే ఫోన్ చేసి మా తల్లి నేత్రాలను మేము దానం చేస్తాము అని తెలియజేయగా ఆనంద్ గురూజీ వెంటనే స్పందించి రేడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి కి తెలిపి కర్నూల్ నుండి టెక్నీషి యన్లు వచ్చి రెండు నేత్రాలను తీసుకొని హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ గారి హాస్పిటల్ కు పంపడం జరిగింది. ఈ సందరరేగా ఆనంద్ గురూజీ మాట్లాడుతూ యోగాసభ్యులు గత 20 సంవత్సరాలు నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇప్పుడు ఆర్గాన్ డొనేషన్ పై ద ృష్టిని పెట్టి ఇప్పటికీ 14 మంది చేత నేత్రదానం చేపించి 28 మందికి అందులకు వెలుగును ప్రసాదిం చే దిశగా పయనిస్తున్నందుకు ఆనంద్ గురూజీ వీరిని అభినందించారు.

ప్రతి ఒక్కరు కూడా శేగు అనసూయమ్మ ను, వారి కుటుంబ సభ్యులను ఆద ర్శంగా తీసుకొని చనిపోయిన తర్వాత మట్టిలో కలిసిపోయి కాలి బూడిద అయ్యే బదులు ఇద్దరికీ చూపును ప్రసాదించ డము చాలా మంచి శుభ పరి ణామం కావున ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు భారతదేశం లో ఉన్న అందులకు చూపును ప్రసాదించే అందుకు తమ వంతు సమాచారాన్ని వెంటనే నాకు గాని ఆనంద్ గురూజీకి గాని లేదా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ తెలిపినయెడల మేము వారి నేత్రాలను భద్రపరి చి అందులకు ఏర్పాటుచేయగ లమని తెలియజేశారు.మన భారతదేశంలో సంవత్సరానికి లక్ష మందికి పైగా అంధత్వంతో బాధపడుతున్నారు. కేవలము దాతలు 25 వేల మంది ముం దుకు వస్తున్నారు.

మిగిలిన వారికి కూడా చూపులు ప్రసా దించాలంటే చనిపోయిన వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా నేత్రదానం చేయుటకు ముందుకు రావాల్సిందిగా కోరుచున్నాము. ఈ సంద ఠరేగా శేగు రామసుబ్బయ్య మాట్లాడుతూ మా తండ్రి జీవించి ఉన్నప్పుడే నాకు చెప్పారు ఏమని అంటే నేను చనిపోయిన తర్వాత నా నేత్రాలను దానం చేసి తర్వాత అంత్యక్రియలు చేయవలసిం దిగా మాకు అప్పుడప్పుడు చెప్పేవారు కావున నేను వెంట నే ఈ విషయాన్ని ఆనంద్ గురూజీకి తెలియజేశాను

ఈ కార్యక్రమంలో చైర్మన్ దస్తగిరి ,తిరుమల రెయిడెన్సీ కాలనీ వాసులు సుబ్బయ్య , రెడ్ క్రాస్ ఐ టెక్నిషన్ ప్రదీప్ డ్రైవర్లు వరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో లోకకల్యాణంకోసం పల్లకీ ఉత్సవం



శ్రీశైలం. డిసెంబర్ 22 . పల్లె వెలుగు: శ్రీశైలం లో పల్లకీ ఉత్సవం

లోకకల్యాణంకోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది..

అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

## ఎమ్మెల్యే అఖిల ప్రియను మర్యాదపూర్వకంగా కలసిన తెలుగు గంగా జిల్లా చైర్మన్ చిన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి.



సిరివెళ్ల,డిసెంబర్ 22, పల్లె వెలుగు : మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన సాగునీటి ఎన్నికల్లో తెలుగు గంగ నంద్యాల జిల్లా చైర్మన్ గా చెన్నా రెడ్డి గారి సంజీవ్ కుమార్ రెడ్డి నీ ఎన్నుకున్న సందఠరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాద పూర్వకంగా కలిసి భూమా అఖిలప్రియ గారికి భార్గవ్ రామ్ భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలకు చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి క ృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి అభినందనలు తెలుపుతూ పూలబొకెను అందజేశారు. ఈ సందఠరేగా ఆమె మాట్లాడు తూ రైతులందరికి అందుబా టులో ఉంటూ సాగునీరు అందించాలని తెలిపారు. నీటి సమస్యలను రాకుండా చూసు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి గారి జనార్దన్ రెడ్డి, చెన్నారెడ్డి గారి అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డోన్ పట్టణంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు



పల్లె వెలుగు డిసెంబర్ 22 బైబిల్ మిషన్ రాయలసీమ ప్రాంతంలో డోన్ ద్వారా రాయలసీమ ప్రాంతంలో అనేక ప్రాంతాలు మరియు గ్రామాలలో సెమీ క్రిస్మస్ ప్రోగ్రాములు ఘనంగా దేవుని క ృప వలన బైబిల్ మిషన్ ఏవో రేవా బందెల రాజు వారి ఆధ్వర్యంలో వందలాది పాస్టర్లకు మరియు పాస్టర్ అమ్మ కు విలువైన మహిమ వస్త్రాలు క్రిస్మస్ కానుకగా అందచేయడం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఆదివారం సాయంకాలం వైయస్సార్ నగర్ డోన్ లో సెమీ క్రిస్మస్ క్యాండిల్టింగ్ సర్వీస్ క్రిస్మస్ సందేశం. గొర్రెల కాపరి గూర్చి తెలియజేశాడు. దేవుడు గొప్పగా జరిగించాడు. ఈ కార్యక్రమంలో బైబిల్ మిషన్ సంఘ దైవ సేవకులు బి మణిరాజ్ యెహెూషువ సభ్యులు దైవవరం రాజశేఖర్ పేతురు విశ్వాస రావు చంద్ర మరియు స్త్రీలు రాధా సుశీలమ్మ, సుజాత,ప్రమీల జ్యోతి, శైలమ్మ వందలాది భక్తులు పాల్గొన్నారు. వచ్చిన వారందరికీ సంఘ సభ్యులు ప్రేమ విందు పెట్టారు.

## ఘనంగా కొవ్వొత్తుల ఆరాధన



కొత్తపల్లి: డిసెంబర్ 22 పల్లె వెలుగు: మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో ఉన్న సి ఎస్ ఐ చర్చ్ నందు క్రిస్మస్ పర్వదిన సందఠరేగా కొవ్వొత్తుల ఆరాధన పండగను కొత్తపల్లి సి ఎస్ ఐ పాస్ట్రేట్ సంఘ చైర్మన్ భరత్ కుమార్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ వాలన్నారు. ఆయన బోధనలను అనుసరించి మంచి మార్గంలో ఉండాలని సూచించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్ధనలు జరుపుకున్నారు.

## సాంకేతిక లోపంతో ఆగిన లారీ.. భారీగా ట్రాఫిక్ జామ్

మహానంది డిసెంబర్ 22 పల్లె వెలుగు: మహానంది మండల పరిధిలోని నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల ఘాట్ రోడ్డులోని ఇటుక దిమ్మెల సమీపంలో ఎక్స్ రోడ్డు మలుపు వద్ద సాంకేతిక లోపంతో లారీ ఆగిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది.గిద్దలూరు నుంచి నంద్యాలకు కర్రల లోడుతో వస్తున్న లారీ ప్రమాదవశాత్తు సాంకేతిక లోపం కారణంగా ఆగిపోయింది.ఈ ఘటనతో ప్రకాశం- నంద్యాల జిల్లాలకు రాకపోకలు సాగించే వాహనాలకు మూడు గంటలపాటు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోవడంతో, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.సమాచారం అందుకున్న మహానంది పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ పునరుద్దించారు.



## పేదలకు అండగా సీఎం సహాయనిధి

### సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

మహానంది డిసెంబర్ 22 పల్లె వెలుగు పేదలకు అండగా సీఎం సహాయనిధి ఉందని మసీదుపురం టిడిపి నాయకులు,మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ.. వెలుగోడు మండలం వేల్పనూరులోని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వగ ృహం నందు ఎమ్మెల్యే చేతుల మీదుగా, మసీదుపురం గ్రామానికి చెందిన ఒంటెద్దు స్వాతి లక్ష్మి రూ.5,28,850, అలాగే చెరుకుల అజయ్ నానిలకు రూ.3,34,900 లక్షల చెక్కులను అందజేశారన్నారు.ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల జీవితాలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అత్యవసర పరిస్థితులలో, పేదల ఆరోగ్యానికి ఆర్థిక అండను అందిస్తూ, ధైర్యాన్ని ఇస్తుందన్నారు. ఈ సందఠరేగా లబ్ధిదారుడి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట మంత్రి సవిత



### 7 మంది బాధితులకు 8 ,15 ,108 లక్షల రూపాయలు చెక్కుల పంపిణీ చేసిన :మంత్రి సవిత

**అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 22పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం తోనే సంక్షేమం, అభివ ృద్ధి సాధ్యమని రాష్ట్ర బీసీ చేనేత శాఖ మంత్రి సవిత అన్నారు ఆదివారం

వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన ఎర్ర మంచి సర్పంచ్ నాగమూర్తి

పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి సవిత

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం ఎర్రమంచి పంచాయతీ కు చెందిన వైసిపి పార్టీ సర్పంచ్ నాగమూర్తి వైసీపీ పార్టీ వీడి క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితసమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు .సర్పంచ్ తో పాటు మరో 15 కుటుంబాలు పార్టీలోకి చేరగా వారందరికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి సవితమ్మ గారు .ఈ సందరరేగా పార్టీలోకి చేరిన సర్పంచ్ నాగమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తోనే గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయని గ్రామాలు అన్నిరంగాల్లో అభివ ృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని మా ప్రాంత%శీ% అభివ ృద్ధి చెందాలన్న మరిన్ని పరిశ్రమలు రావాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అందుకే మంత్రి సవిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరామని గత వైసిపి ప్రభుత్వంలో పంచాయతీకి రావాల్సిన నిధులను పక్క దోవ పట్టించాయని తెలియజేసారు..

పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీటలిఆపదలో ఉన్నవారికి అండగా చంద్రన్నలిలబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులుఅందజేసినమంతసవిత

పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ



మంత్రి సవిత పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన

చెందిన 7 మంది బాధితులకు రూ. 8,15,108 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు చికిత్స కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చుచేసిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమైందని మంత్రి సవిత తెలిపారు. కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లకీ ఉత్సవం



**శ్రీశైలం డిసెంబర్ 22 పల్లె వెలుగు** లోకకల్యాణంకోసం దేవస్థానం (22.12.2024) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది.

ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది..

అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది

# పేదల ఆకలితీర్చే అన్న క్యాంటీన్లు..



### .అన్నార్తులకు అండగా అన్న క్యాంటీన్లు..

**ఏలూరు, చీఫ్ బ్యూరో డిశంబరు, 22: పల్లె వెలుగు** పేదల ఆకలితీర్చేందుకు అన్న క్యాంటీన్లు మళ్లీ తెరుచుకుని అన్నార్తులకు అండగా ఉండడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పునః ప్రారంభించిన అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రావడంతో పేద, సామాన్య తరగతి ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. పేదలకు మూడుపూటలా నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించే బాధ్యతను అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాలకు అప్పగించింది. ప్రస్తుతం ఏలూరు నగరంలో ఇండోర్ స్టేడియం, ఆర్.ఆర్.పేట, తంగెళ్లమూడి, రామకోటి ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చిన అన్న క్యాంటీన్లు పేద, సామాన్య ప్రజలతో కళకళలాడుతున్నాయి. పేద ప్రజల కడుపునింపుతున్న అన్న క్యాంటీన్లకు పూట పూటకు ప్రజాదరణ పెరుగుతూ ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది. అన్న క్యాంటీన్ లో అల్పాహారం, భోజనం రుచికరంగా ఉన్నాయని, కేవలం నామమాత్రపు ధరకే వీటిని అందించడం వల్ల పేద, సామాన్య వర్గాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం కేవలం రూ. 5/-లకే అల్పాహారంగా ఇడ్లీ, పూరి, ఉప్మా, పొంగల్ వీటిలో ఏదైన ఒకటి అందిస్తున్నారు. మధ్యాహ్నం, రాత్రి భోజనంగా వైట్ రైస్, కూర, పప్పు/సాంబారు, పెరుగు, పచ్చడితో కేవలం రూ. 5/-లకే అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ లో ఉదయం 7.30 గంటల నుంచి రూ. ఉ.10 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం 12.30 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు భోజనం, తిరిగి రాత్రి 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకు రాత్రిపూట భోజనం వడ్డిస్తున్నారు. ప్రతి అన్న క్యాంటీన్ లో ఉదయం పూట అల్పాహారం సుమారు 200 మందికి అందిస్తుండగా మద్యాహ్నం 300 మందికి, రాత్రిపూట 300 మందికి భోజనాలు వడ్డిస్తున్నారు. ఒకోక్కరికి మూడు పూటలా భోజనం ఖర్చు రూ.90/-లు కాగా ఇందులో రూ. 15/-లు వసూలు చేస్తూ మిగిలి రూ.75/-లు ప్రభుత్వం సబ్సీడిగా అందిస్తోంది.

భీమడోలు మండలం, ఆగడాలలంకకు చెందిన సైదు జ్యోతి మాట్లాడుతూ ఏలూరులో వైద్య చికిత్సకోసం వచ్చానని అన్నా క్యాంటీన్ లో రుచికరమైన భోజనం చేశామన్నారు. తమలాంటి పేదలకు ఇటువంటి సదుపాయం లేకపోతే బయట రూ. 100/-లు నుంచి రూ.150/-లు భోజనానికి ఖర్చు అయ్యేదన్నారు. అన్న క్యాంటీన్ లో భోజనం రుచికరంగా ఉండటంతోపాటు నాణ్యతగా ఉందన్నారు. కేవలం రూ. 5/-లకే భోజనం దొరకడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ద్వారకాతిరుమల మండలం, సత్తెనగూడెం గ్రామానికి చెందిన రాజప్రోలు సుగుణరావు (64) అన్న క్యాంటీన్లో భోజనం చాలా బాగుందని, అన్నము, సొరకాయ- క్యారెట్ సాంబారు వేశారని, పెరుగు, నిమ్మకాయ పచ్చడి అంతా రుచికరంగా ఉన్నాయని చెప్పారు. తనలాంటి పేదలకు కేవలం రూ.5/- ల చొప్పున ఉదయం అల్పాహారం, రెండు పూటలా అన్నం పెట్టి ఆదుకుంటున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

ద్వారకాతిరుమల మండలం, , కోడిగూడెం గ్రామానికి చెందిన డొక్కు రత్నం మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల వల్ల పేదవారికి మేలు జరుగుతుందన్నారు. చిరు వ్యాపారస్తులకు బయట పనుల మీద వచ్చివెళ్లే పేదలకు ఇవి చాలా ఉపయోగపడుతున్నాయన్నారు.



బయట టిఫిన్ చేయడానికి రూ. 30/-లు అవుతున్న సమయంలో కేవలం రూ. 5/-లకే భోజనం అంటే చాలామంచి కార్యక్రమం అన్నారు. కూలిపనులు, చిరువ్యాపారస్తులకు అంతోఇంతో దీనిమూలంగా డబ్బులు కూడా ఆదాఅవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం చాలా పనిచేస్తుందని ఆమె అన్నారు.

కరప సత్యనారాయణ, వరలక్ష్మి దంపతులు కామవరపుకోట మండలం, తడికెలపూడి గ్రామం నుంచి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ బందువును పరామర్శించడానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు కలెక్టరేట్ సమీపంలోని అన్న క్యాంటీన్ లో మధ్యాహ్నం పూట వైట్ రైస్, కూర, పప్పు/సాంబారు, పెరుగు,పచ్చడితో కేవలం రూ. 5లకే అందిస్తున్నారని తెలిసి అక్కడికి వెళ్లి భోజనం చేశామన్నారు. తమలాంటి పేదవారికి ఇంత తక్కువ ధరకే నాణ్యమైన భోజనం దొరకడం అద ృష్టంగా భావిస్తున్నామన్నారు.

ధర్మాజీగూడెం కు చెందిన కర్రా శంకరరావు అన్న క్యాంటీన్ లో అల్పాహారం చేస్తూ ఎంతో రుచికరంగా ఉండటంతోపాటు కేవలం రూ. 5/-లకే అల్పాహారం దొరకడం తమలాంటి వ్యవసాయ కూలీలకు ఎంతో ఉపయోగం అన్నారు. తాను ఏలూరుకు సొంతపనిపై ఉదయం రాగానే అల్పాహారం తిందామని చూస్తే బయట ఉన్నధరలు చూసి టిఫిన్ తినడంపై కొద్దిగా అలోచనలోపడ్డానని ఈ సమయంలో ఆర్.ఆర్. పేటలోని వెంకటేశ్వరస్వామి గుడివద్ద వున్న అన్నాక్యాంటీన్ లో అల్పాహారం అందించడం గమనించి అక్కడివెళ్లి రూ.5/-లకే అల్పాహారం తీసుకున్నానన్నారు.

# ఎదలకు అండగా సీఎం సహాయనిధి

### సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**వెలుగోడు డిసెంబర్ 22పల్లె వెలుగు** వెలుగోడు మండలం వేల్పనూరులోని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వగ ృహం నందు ఎమ్మెల్యే చేతుల మీదుగా 22 మంది బాధితులకు రూ. 44,58777/-ల చెక్కులను అందజేశారు.ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల జీవితాలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అత్యవసర పరిస్థితులలో, పేదల ఆరోగ్యానికి ఆర్థిక అండను అందిస్తూ, ధైర్యాన్ని ఇస్తుందన్నారు. ఈ సందరరేగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బన్నూరు రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కుల వర్గ భేదాలు లేకుండా క్రైస్తవులు నిలవడం సంతోషదాయకం :కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో డిసెంబర్ 22 పల్లె వెలుగు**

ఏసుక్రీస్తు ప్రేమ, దయ, గుణాలు ప్రజలందరి జీవితాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

ఆదివారం జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు - హైటీ కార్యక్రమం. ఆదివారం స్థానిక విష్? కాలేజీ మిని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాటాడుతూ ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, అనురాగాలు, ప్రజల మునగడ, జీవన శైలిని మార్చేశాయని చెప్పారు. క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. ప్రజల కొరకు ఆయన ప్రాణత్యాగం చేశారని, ప్రపంచ దేశాలన్నీ ఆయనను అనుకరిస్తున్నాయన్నారు. ఆయనను సూార్తిగా తీసుకొని మానవుల అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా తోడ్పాటు నందించాలన్నారు. ఆయన మార్గంలో క్రైస్తవ సంస్థలు ఎన్నో ఉచితంగా విద్యా, వైద్య, సామాజిక సేవలు అందిస్తున్నాయని వివరించారు. కుల, వర్గ భేదాలు లేకుండా క్రైస్తవులు మెలగడం సంతోషదాయకమన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రపంచమంతా జరుపుకుంటాయని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో అభివ ృద్ధి చెందాలన్నారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ సతీమణి హీనా, కుమారుడు హంజహ్ మరియు ఫాదర్ లతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేశారు. పరస్పరం కేకును అందిపుచ్చుకున్నారు.

ముందుగా ఫాదర్ స్టాలిన్, రెవరెండ్ ప్రతాప్, వాక్య సందేశాన్ని ఇచ్చారు. ముందుగా విష్? ఇంజనీరింగ్ కళాశాల



విద్యార్థులు క్రైస్తవ గీతాలు పాడి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్రైస్తవ గీతాలు పాడిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా ఎస్పీ సతీమణి హీన, కుమారుడు హమజాహ్, జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఎన్ ఎస్. క ృపావరం, మైనార్టీ వెలేారే అధికారి హెచ్ వి. శేషుమూర్తి, ఫాదర్ స్టాలిన్, రెవరెండ్ ప్రతాప్, వివిధ శాఖల జిల్లా అధికారులు విష్? ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినులు పాల్గొన్నారు

## ఏకగ్రీవం-కవిత

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 22. పల్లె వెలుగు**



రాజకీయ రాక్షసత్వం కు క్షుద్ర ప్రతీకలు
నోరుమెదపనివ్వనీ బేరసారాలకు పతాకాలు
నిలబడనివ్వన్ని నియంత ృత్వ నిరూపణలు
కొన్నీ రాజకీయపు ఏకగ్రీవాలు

చూపులతోనే రాజకీయం హయగ్రీవుల
ఏకగ్రీవమగు రేటు అంచనా వేయు
సమస్త ప్రపంచం ధన మద్యంలోనే
ఆత్మ శక్తి ఆత్మాభిమానం కు అంకితమైన
ఏ నేల ఏకగ్రీవం అవకాశవాదమైతే లొంగబొదు

నమ్ముతారా ఈ ఏకగ్రీవాలు
బెదిరింపు దౌర్జన్యపు రాజకీయాలు కావనీ
ఈ ఏకగ్రీవాలు ఎందరి నిటూర్పుల
ఉసురును ఇరుసు గా మోస్తున్నాయో

ఎందరెందరో యోధుల మధ్య సాగే
కురుక్షేత్ర యాత్ర తోనే ధర్మం రక్షితం
వీరుల శూరుల పోరులలోనే
నవ యుగం జనించు
రాహువో రత్నమో ఏకగ్రీవ నోటనున్న
సూర్యుడు ఉదయించుటకు ఐదేళ్లు

ఐ.చిదానందం
చర వాణి - 8801444335

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959